క్లుప్తంగా

ఎఫ్‌ఎల్‌ఎన్ నోడల్ ఆఫీసర్‌గా సరళ



చెన్నారావుపేట : ఎఫ్‌ఎల్‌ఎన్ మండల నోడల్ ఆఫీసర్‌గా మండలంలోని జల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ హెచ్‌ఎం సరళ నియమితులయ్యారు. ఈ క్రమంలో ఆమెకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆంగోతు భద్రయ్య, కట్టస్వామి, ఈర్య, ఉమాశంకర్, రవి, నర్సయ్య పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు సహకరించాలని ఆకాంక్షించారు.

హాస్టళ్లు, స్కూళ్లకు భవనాలు నిర్మించాలి



నర్సంపేట : కళాశాలల హాస్టళ్లు, గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేశ్ ఆధ్వర్యంలోని బృందం ఆర్డీఓ కార్యాలయ ఏఓకు శుక్రవారం వినతిపత్రం అందజేసింది. అనంతరం గణేశ్ మాట్లాడారు. నర్సంపేట నియోజకవర్గంలోని కళాశాల కళాశాల హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో గదులు ఇరుకుగా ఉన్నాయని, ఒక్కో గదిలో 25–30 మంది సర్దుకుని పడుకోవాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. కేజీబీవీ, ఎంజేపీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని చెప్పారు. పట్టణంలోని హాస్టల్ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయన్నారు. తక్షణమే గురుకుల పాఠశాలలు, కళాశాలల హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు కొయ్యల మోహన్, నాయకులు ప్రభు, కిరణ్, సురేశ్, రంజిత్, కృష్ణ, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



నల్లబెల్లి : మండలంలోని మేడపల్లిలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె వైద్యాధికారి నరేశ్ రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యసిబ్బందితో కలిసి సర్పంచ్ గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సర్పంచ్ సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

నల్లబెల్లి : డీటీఎఫ్ 25వ విద్యా, వైజ్ఞానిక మహాసభ కరపత్రాలను రాష్ట్ర కౌన్సిలర్ మహేందర్‌రెడ్డి స్థానిక ఎమ్మార్సీలో శుక్రవారం ఆవిష్కరించారు. తొలుత సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడారు. ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. వారికి వెంటనే పేస్కేల్ వర్తింప చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. విద్యా వైజ్ఞానిక మహాసభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఫెడరేషన్ మండల అధ్యక్షుడు తూముల రఘువీర్, జిల్లా కౌన్సిలర్ కందుల గోవర్ధన్, మండల ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

గీసుకొండ : మండలంలోని బాలయ్యపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు నేరేళ్ల రాజిరెడ్డిని అతడి మనవడు విష్ణువర్ధన్ రెడ్డి ప్రమాదంలో గాయపడగా రాష్ట్ర రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు శుక్రవారం పరామర్శించారు. కొనాయమాకులలో లింగంపల్లి వీరన్న ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని నాగుర్ల పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు సందెల సునిల్, గుర్రం రఘు, బాపురావు, నర్సింగరావు, మోహన్‌రావు, రాజు, జెండా రాజేశ్, శ్రీనివాస్‌రెడ్డి, టి.సదానందం పాల్గొన్నారు.

'ప్రైవేట్' పాఠశాలలపై చర్యలు తీసుకోండి

నర్సంపేట రూరల్ : ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్‌డీఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మార్త నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలోని బృందం ఎంఈఓ కార్యాలయంలో అధికారికి శుక్రవారం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడారు. మండలంలోని పలు ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నారని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు క్యాతం శ్యామ్, వంశీ, బిందు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మాట్లాడుతున్న అజయ్‌కుమార్



నర్సంపేట రూరల్: వినతిపత్రం ఇస్తున్న కార్మికులు



దుగ్గొండి: సమ్మె చేస్తున్న కార్మికులు



సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

నెక్కొండ : జీపీ కార్మికుల సమస్యల పరిష్కారంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ విమర్శించారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో కొనసాగుతున్న సమ్మెను శుక్రవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు. గత్యంతరం లేకే కార్మికులు సమ్మె బాట పట్టారని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు శ్రీరంగం శ్రీనివాస్, సాల్లేటి రవి, జీపీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు భూక్య నరేశ్, కార్మికులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ, జెడ్పీటీసీలకు వినతి

నర్సంపేట రూరల్ : తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేయాలని కోరుతూ జీపీ కార్మికులు ఎంపీపీ మోతె కళావతికి, జెడ్పీటీసీ కోమాండ్ల జయమ్మకు వినతిపత్రం అందజేశారు. తొలుత కార్మిక జేఏసీ మండల అధ్యక్షుడు పున్నం ఆనంద్, జిల్లా నాయకుడు జన్ను శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో కార్మికులు నల్ల మహేందర్, శనిగరం రాజేశ్వర్, యాకూబ్ పాషా, ముత్తినేని రమేశ్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : సమ్మెలో జేఏసీ మండల అధ్యక్షుడు గాదం రాజాలు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పొన్నం రమేశ్, ముస్కు రాజు, పుట్టపాక రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



సంగెంలో..

సంగెం : సమ్మెలో జేఏసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు పోశాల రమేశ్, గుగులోత్ సుమన్ మాట్లాడారు. జీఓ నంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వల్లెం సూదన్‌రెడ్డి, జాటోత్ నరేందర్, ఎరుకల రాజమౌళి, బొమ్మెర రవి, బోనాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న జీపీ కార్మికులు జెడ్పీటీసీ రంగు కుమార్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డి, గారె నర్సయ్య, లేతాకుల సుమతి యాదవరెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గూడెల్లి ఉప్పలయ్య, మండల అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ : సమ్మెకు ఎమ్మార్పీఎస్ నాయకులు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్, జిల్లా



రాయపర్తిలో..



ఖానాపురంలో..

అధ్యక్షుడు చిన్నస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు పూల్‌సింగ్, విజాకర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : జీపీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెకు ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి దామ సాంబయ్య సంఘీభావం తెలిపి మాట్లాడారు. సమ్మెలో సంఘం మండల అధ్యక్షుడు చాంద్ పాషా, కార్యదర్శి పడాల రాజు, నాయకులు వెంకన్న, రాజు, కిషన్ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్య పరిరక్షణ

నర్సంపేట : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే ఆరోగ్యాన్ని రక్షించుకోగలమని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజని కిషన్ స్పష్టం చేశారు. పట్టణంలో శుక్రవారం ఫ్రైడే.. డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ఇంటింటికీ వెళ్లి టైర్లు, పాత కూలర్లు, పూల కుండీల్లోని నీటి నిల్వలను తొలగించి అవగాహన కల్పించారు. నిల్వ ఉన్న నీటిలో శానిటేషన్ సిబ్బంది ఆయిల్ బాల్స్, యాంటీ లార్వా కెమికల్ స్ప్రే చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ రజని మాట్లాడారు. నీటి నిల్వ వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, తదితర రోగాలు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ఫ్రైడేలను డ్రైడేలుగా పాటించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



నీటిని పారబోస్తున్న చైర్‌పర్సన్, తదితరులు

ప్లాస్టిక్ రహిత సమాజమే ధ్యేయం

వర్ధన్నపేట : జాతీయ స్థాయి ప్లాస్టిక్ రహిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా ఈనెల 20న తెలంగాణ గోశాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించనున్నట్లు గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాడిపెల్లి రాజేశ్వర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాస్టిక్ సంపూర్ణ నిర్మూలన కోసం విద్యార్థులను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ జన్మదినం సైతం ఈనెల 20న కావడంతో ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోటీ నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాల నుంచి గుర్తించబడిన సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని ఎలా తగ్గించాలి అనే అంశంపై తెలుగులో వ్యాసరచన పోటీ ఉంటుందని వివరించారు. ఫెడరేషన్ ద్వారా బహుమతులు అందజేస్తామని, ఎంట్రీ సంఖ్యను బట్టి విద్యార్థులు పాల్గొనే పాఠశాలలకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేస్తామని తెలిపారు. మరిన్ని వివరాల కోసం సెల్ నంబర్ 9394005600 ద్వారా సంప్రదించాలని కోరారు.

అర్హులందరికీ దళితబంధు ఇవ్వాలి

పర్వతగిరి : అర్హులందరికీ దళితబంధు పథకం ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ కోరారు. ఆయన ఆధ్వర్యంలో మండలంలోని చింతనెక్కొండ గ్రామంలోని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేడ్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తోందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ కులాల అభివృద్ధిని అంకెల్లో మాత్రమే చూపిస్తోందని ధ్వజమెత్తారు. పెంకుటిల్లు సైతం ఇవ్వడం లేదన్నారు. దళితబంధు పథకం ఎస్సీల జీవితాల్లో వెలుగులు నింపడం లేదని ఆందోళన వెలిబుచ్చారు. అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించాలని, డప్పు కొట్టే వారికి, చెప్పులు కుట్టే వారికి రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వినోద్, సీనియర్ నాయకులు పిచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని దేవేందర్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు సుధాకర్, తదితరులున్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న శ్రీధర్, తదితరులు

కళాశాలకు భవనాన్ని మంజూరు చేయాలి



నర్సంపేట రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని మంజూరు చేసి నిధులు కేటాయించాలని ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ కళాశాలను ఆయన ఆధ్వర్యంలోని బృందం శుక్రవారం సందర్శించి పరిశీలించింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నరేశ్ మాట్లాడారు. కళాశాలలో 400 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, భవనం పూర్తిగా శిథిలమైందని చెప్పారు. వర్షాకాలంలో గదుల్లోకి నీరు చేరుతుందని ఆందోళన వెలిబుచ్చారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, భూషణ్, రవీందర్, చరణ్, తేజ, వినయ్, రోహిత్, కృష్ణ, మురళీ, ప్రశాంత్, వంశీ, శివ, రమేశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మోదీ నాయకత్వంలో దేశాభివృద్ధి

● బీజేపీ రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాశ్‌రెడ్డి

దుగ్గొండి : ప్రధాని మోదీ నాయకత్వంలో దేశాభివృద్ధి జరుగుతోందని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పార్టీలకు కాలం చెల్లిందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ అనుసరిస్తున్న తప్పుడు విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని శ్రేణులకు సూచించారు. రానున్న ఎన్నికల్లో నర్సంపేటలో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఆ దిశగా శ్రేణులు సమన్వయంతో పని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చుక్క రమేశ్, ప్రధాన కార్యదర్శి మోకిడె ప్రభాకర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెంచాల సతీశ్, నాయకులు నల్లబెల్లి సుదర్శన్, బొల్లెపల్లి రాము, మాచర్ల దేవేందర్, కృష్ణ, నల్ల రవీందర్, అజ్మీర రవీందర్, ఏరుకొండ కరుణాకర్, అన్న లింగయ్య, దేవేందర్‌రెడ్డి, కొలగాని రవి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాశ్‌రెడ్డి

40 లీటర్ల గుడుంబా పట్టివేత



నెక్కొండ : నెక్కొండ గ్రామ పంచాయతీ పరిధిలోని గుడుంబా స్థావరాలపై పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించి 40 లీటర్ల గుడుంబాను, 15 డ్రమ్ములను స్వాధీనం చేసుకుని తండాకు చెందిన రాంబాబు, జ్యోతిలపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై షేక్ జానీ పాషా వివరాలు వెల్లడించారు. గుడుంబా తయారీకి వినియోగించే జాగరీ వాష్‌ను పోలీసులు ధ్వంసం చేశారు. దాడుల్లో పోలీసులు రమేశ్, అన్వర్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలి

పర్వతగిరి : విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ చదువుల సత్యనారాయణ ఆదేశించారు. మండలంలోని రోళ్లకల్, చెరువుముందు తండా అప్పర్ ప్రైమరీ, వడ్లకొండ ప్రైమరీ స్కూళ్లను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చదవడం, రాయడం, వినడం ద్వారా జ్ఞానాన్ని పొందుతారని తెలిపారు. విద్యార్థులు వారికి కేటాయించిన గ్రంథాలయ పీరియడ్‌లో వివిధ రకాల పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంచుకునేలా ప్రోత్సాహించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలల్లో వారం రోజుల్లో బేస్‌లైన్ పరీక్షలు నిర్వహించి తొలిమెట్టు కార్యక్రమాన్ని కొనసాగించాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంపత్, కుమార్, గౌస్, మోహిద్దీన్, శ్రీధర్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో చదివిస్తున్న ఎంఈఓ

స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో పాల్గొనడం అభినందనీయం

● రాష్ట్ర పరిశీలకురాలు శ్రీదేవి

నల్లబెల్లి : పరిశుభ్రమైన గ్రామాల రూపకల్పనకు స్వచ్ఛ సర్వేక్షణ్ రాష్ట్రస్థాయి పోటీల్లో మండలం నుంచి 3 గ్రామ పంచాయతీలు పాల్గొనడం అభినందనీయమని రాష్ట్ర పరిశీలకురాలు శ్రీదేవి అన్నారు. రాంపూర్‌లో స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులను శుక్రవారం పరిశీలించారు. ఇంటింటి సర్వే చేశారు. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన పనులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఎంపీడీఓ విజయ్‌కుమార్, ఎంపీఓ కూచన ప్రకాశ్, ఏపీఓ వెంకట్ నారాయణ, సర్పంచ్ చింతపట్ల సురేష్, పంచాయతీ కార్యదర్శులు రజిత, రంజిత్, శ్రవణ్ తదితరులున్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న పరిశీలకురాలు శ్రీదేవి

మేరు సంఘం పట్టణ కమిటీ ఎన్నిక



అధ్యక్షుడు శ్రీనివాస్

నెక్కొండ : మేరు సంఘం పట్టణ కమిటీని జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ పెండ్యాల హరిప్రసాద్ సారథ్యంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెండ్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రామగిరి సతీశ్, కోశాధికారిగా గట్ల వరుణ్, ఉపాధ్యక్షులుగా సంగ రాజేశ్, ఓడపెల్లి బాలయ్య, కీర్తి ఉప్పలయ్య, వెన్న రామకృష్ణ, రామగిరి లక్ష్మయ్య, కార్యదర్శులుగా కీర్తి అనిల్, కీర్తి రవిచంద్ర, గట్ల రంజిత్, పెండ్యాల రాజు, కీర్తి మోహన్, తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడారు. మేరు కులస్తులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా రాణించాలని ఆకాంక్షించారు. ఎన్నికల పరిశీలకులుగా కీర్తి నిత్యానందం, ఎన్నికల అధికారిగా కొత్తకొండ విద్యాసాగర్ వ్యవహరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కీర్తి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ గణేశ్, నాయకులు గూడూరు సాంబమూర్తి, పెండ్యాల సాయి, వెన్న శ్రీనివాస్, కీర్తి రాము, పాడిశెట్టి యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌లో 'చంద్రయాన్–3' వీక్షణ



నర్సంపేట రూరల్ : చంద్రయాన్-3 ప్రయోగాన్ని టీవీలో వీక్షిస్తున్న విద్యార్థులు



చెన్నారావుపేటలో..

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామంలోని జెడ్పీ సెకండరీ స్కూల్‌లో విద్యార్థులకు చంద్రయాన్-3ని ఇస్రో శాస్త్రవేత్తలు ఆకాశంలో పంపించడాన్ని లైవ్‌గా టీవీలో చూపించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గుడిపూడి రాంచందర్ మాట్లాడారు. ఆకాశంలోకి చంద్రయాన్-3ని శాస్త్రవేత్తలు పంపించడాన్ని చూపిస్తే విద్యార్థులకు అనేక విషయాలు అర్థమవుతాయని తెలిపారు. ఉపగ్రహాలు, అంతరిక్ష ప్రయోగాల పట్ల అవగాహన కలుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : చంద్రయాన్-3 ప్రయోగాన్ని మండలంలోని ఉప్పరపల్లి హైస్కూల్ విద్యార్థులు టీవీ ద్వారా ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. ఈ సందర్భంగా భౌతిక, రసాయన శాస్త్రాల ఉపాధ్యాయులు పిస్సింటి బాలాజీరావు, సీహెచ్ మాధవి చంద్రయాన్-3 విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలు, వివిధ రకాల ఉపగ్రహాలు, వాటి ఉపయోగాలు, భారత దేశ అంతరిక్ష చరిత్ర గురించి డిజిటల్ మాధ్యమం ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉమారాణి, ఉపాధ్యాయులు రమణారావు, సంతోశ్‌కుమార్, రవికుమార్, జి.సుందర్ పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాల వినియోగంతో లబ్ధి

● నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : వ్యవసాయ పరికరాల వినియోగంతో రైతులకు లబ్ధి చేకూరుతుందని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. మండల ఆదర్శ సమాఖ్య ఆధ్వర్యంలో కస్టమ్ హైరింగ్ సెంటర్ (సీహెచ్‌సీ)లోని జాన్‌డీర్ ట్రాక్టర్, పాడి బేలర్, రోటోవేటర్, ప్లవ్‌లను తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేసే పరిస్థితిలో లేని క్రమంలో ఎంఎస్ ఆధ్వర్యంలో అద్దెకు తీసుకుని పనులు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో 60 శాతం వ్యవసాయం చేసే వారు ఉంటే ఎంఎస్ ద్వారా పరికరాలను అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కళావతి, అదనపు డీఆర్‌డీఓ శ్రీనివాస్, డీపీఎం (ఫార్మ్) సరిత, డీపీఎం దయాకర్, ఐకేపీ ఏపీఎం మహేందర్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, సర్పంచ్ రాంబాబు, ఎంఎస్ పాలకవర్గ సభ్యులు ప్రెసిడెంట్ వీణ, కార్యదర్శి శ్వేత, కోశాధికారి కవిత, సీసీలు వనమ్మ, శోభ, యాకూబ్, వెంకట్ పాల్గొన్నారు.



పరికరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

గౌడ కులస్తుల అభ్యున్నతికి ప్రాధాన్యం

● వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్

పర్వతగిరి : గౌడ కులస్తుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ తెలిపారు. స్థానిక జీఆర్‌ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన కౌండిన్య గౌడ పరపతి సంఘం నాల్గో వార్షికోత్సవ సమావేశానికి అధ్యక్షుడు పట్టాపురం ఏకాంతంగౌడ్ అధ్యక్షత వహించగా అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గౌడ కులస్తుల కోసం ప్రభుత్వం హైదరాబాద్‌లోని కోకాపేటలో రూ.50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కేటాయించిందని తెలిపారు. గీత కార్మికులకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తున్నట్లు చెప్పారు. నీరా ప్రాజెక్టు, తదితరాలతో ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించారు. కౌండిన్య గౌడ పరపతి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక గౌడ కులస్తులకు గుర్తింపు వచ్చిందని చెప్పారు. మరింత గుర్తింపు తీసుకొచ్చేందుకు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ లూనావత్ కమల పంతులు, పీఏసీఎస్ చైర్మన్లు మోటపోతుల మనోజ్‌గౌడ్, గొర్రె దేవేందర్, మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు, మాజీ ఎంపీపీ రజిత, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, సంఘం నాయకులు రంగు జనార్దన్, రంగు కుమార్, బాల్నె వెంకటరాజు, బూర శ్యామ్, సారయ్య, బండి సంతోశ్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేశ్

పంటల వివరాలు నమోదు చేయండి

వర్ధన్నపేట : వానాకాలంలో రైతులు సాగు చేసిన పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మండల వ్యవసాయాధికారి (ఏఓ) రాంనర్సయ్య చెప్పారు. మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఈఓలతో శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో సాగు చేసిన పంటల వివరాలను పరిశీలించాలని తెలిపారు. ఏ సర్వే నంబర్‌లో ఎన్ని ఎకరాల్లో, ఏయే పంటలు సాగు చేశారో విస్తీర్ణం, ఇతర వివరాలను అధికారులు తెలుసుకోవాలని చెప్పారు. అన్ని రకాల అగ్రికల్చర్, హార్టికల్చర్ పంటల సాగు వివరాలను నమోదు చేయాలని తెలిపారు. హార్టికల్చర్‌లో మామిడి, నిమ్మ, సపోటా, దానిమ్మ, ఆయిల్ పామ్, తదితర పంటలతోపాటు వాటిని సాగు చేస్తున్న రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని చెప్పారు. ఏఈఓల అనుమానాలను నివృత్తి చేశారు.



ఏఈఓలతో సమీక్షిస్తున్న ఏఓ రాంనర్సయ్య

బదిలీలు, పదోన్నతి కల్పించాలి

నర్సంపేట : అంగన్‌వాడీ టీచర్లకు బదిలీలు చేపట్టి, పదోన్నతి కల్పించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (బీఆర్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి కోరారు. ఈ మేరకు మహిళా అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి సత్యవతిరాథోడ్‌ను శుక్రవారం ఆమె హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం నల్ల భారతి మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలు పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు గర్భిణులు, బాలింతలకు ఇంటికి రేషన్(టీహెచ్‌ఆర్) ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల 5 లోపు వేతనాలు చెల్లించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూరగాయలు, పోపు సామాను, గ్యాస్ బిల్లులు పెంచాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. ఉపాధ్యక్షురాలు బి.రమాదేవి, కోశాధికారి ఎం.వేదవతి, రాష్ట్ర నాయకులు బి.శిరీష, పి.సురేఖ, ఎల్లమ్మ, రేణుక, నాయకులు శారద, అపర్ణ, మంగ, సునీత, అరిఫా, పుష్పలీల, భవాని, లావణ్య, సరిత పాల్గొన్నారు.



మంత్రి సత్యవతిరాథోడ్‌కు మొక్క అందజేస్తున్న నల్ల భారతి, నాయకులు